సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 313 పేజీలు: 6 గురువారం 27 -3-2025 వెల: 5/రూ -

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



## ‘లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు’

- అవకాశమివ్వాలని కోరితే వాయిదావేసి పారిపోయారు: రాహుల్‌గాంధీ
- విపక్ష నేత హుందాగా మెలగాలి
- సభానియమాలు పాటించాలి: సభాపతి

న్యూఢిల్లీ, లోక్‌సభను అప్రజాస్వామికంగా నడుపుతున్నారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. స్పీకర్ ఓం బిర్లా సభలో తనను మాట్లాడనివ్వడం లేదన్నారు. ఏడెనిమిది రోజులుగా ఇదే జరుగుతోందని తెలిపారు. బుధవారం సభాపతి సభను వాయిదావేసే ముందు.. సభ్యులు సభలో హుందాతనం పాటించాలని చెప్పారు. సభలో కొందరి ప్రవర్తన ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా లేదంటూ పలు దృష్టాంతాలు తన దృష్టికి వచ్చాయన్నారు. తండ్రి-కుమార్తె,

2లో


# నేతలు, అధికారులు కలిసి పనిచేయాలి

### మెదడుకు పదును పెట్టండి విజ్ఞాన ప్రదర్శన చేయొద్దు
### 40 ఏళ్లుగా ఉపన్యాసాలు వింటున్నా
### కోనసీమ అందాలు సినిమాలో చూస్తున్నాం
### కానీ... తలసరి ఆదాయంలో ఎక్కడుంది?
### శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నారు



అమరావతి, “మీరు కలెక్టర్ల సదస్సు కోసం సిద్ధం కాకుండా గౌరవ పౌరుల్లా వస్తున్నారు. కానీ, బాధ్యతగల పౌరులుగా అన్ని విషయాలు తెలుసుకుని రావాలి. ఐఏఎస్ కోసం ఎంత ప్రిపేర్ అయ్యారో అంతకంటే మెరుగ్గా మీ సంసిద్ధత ఉండాలి.” అని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాగితాలు చదవడానికి కలెక్టర్లు వస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. ఐపీఎసల్లో కొందరు చాలా కొత్తగా, సృజనాత్మకంగా ఆలోచిస్తున్నారని, కొత్త యాప్స్ తీసుకొస్తున్నారన్నారు. కానీ, ఐఏఎసలు అలా ఉండటం లేదని అసంతృప్తి వ్యక్తం ఏశారు. “మీరు

- మిగతా 2వ పేజీలో




## యూపీఐ సేవల్లో అంతరాయం

- దేశవ్యాప్తంగా కొన్ని గంటలపాటు నిలిచిన లావాదేవీలు
- పేమెంట్ యాప్స్ పనిచేయక తీవ్రంగా ఇబ్బందిపడ్డ ప్రజలు
- డబ్బు కోసం ఏటీఎంల వద్దకు పరుగులు.. వ్యాపారాలపై దెబ్బ

హైదరాబాద్ : దేశవ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి దాదాపు రాత్రి 8.30 గంటల దాకా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో చెల్లింపులు జరగక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిరాక్స్ దుకాణాల్లో రూ.2 చెల్లించడానికి సైతం ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్స్‌పై ఆధారపడుతూ, వాటికి అలవాటుపడిపోయిన ప్రజలు.. కొంతసేపు అవి పనిచేయకపోవడంతో డబ్బుల కోసం

2లో

## భద్రాచలంలో విషాదం.. బిల్డింగ్ కూలి పలువురి మృతి

- శిథిలాల కింద ఇద్దరు మేస్త్రీలు.. పలువురు కూలీలూ ఉండే అవకాశం?
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. కాపాడాలంటూ ఓ మేస్త్రీ ఆర్తనాదాలు
- స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు.. పర్యవేక్షిస్తున్న కలెక్టర్, అధికారులు
- పాత భవనంపై సామర్థ్యానికి మించి ఐదంతస్తుల నిర్మాణం వల్లే ప్రమాదం

2లో



# మిర్చి రైతుల ఆందోళన ప్రభుత్వానికి కనిపించదా?

### కనీస మద్దతు ధర లేని వాణిజ్య పంట!
### ప్రధానమైన పంటపై నిర్లక్ష్యమేలా!
### వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాలరెడ్డి

అస్త్రం ప్రతినిధి: లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పడుతున్న వెతలు కూటమి ప్రభుత్వానికి పట్టదా అని వైసిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాలరెడ్డి ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని గుంటూరు మిర్చి యార్డ్ లో రైతులు పడుతున్న ఆవేదన ఈ కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూస్తుంటే రైతుల పట్ల ప్రభుత్వం ఏ విధంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రధానమైన వాణిజ్య పంటల్లో ఒకటైన మిర్చికి నేడు కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు లేనిదే గిట్టుబాటు కాదనీ, మిర్చికి తెగుళ్లు ఎక్కువైనందున నెలలో కనీసం ఆరుసార్లు



2లో

## పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

### మొల్తూరు, పెరుగొండ సమస్యలపై దృష్టి
### డిప్యూటి సిఎం ఆదేశాలతో 28న గ్రామసభలు

అమరావతి, గ్రామీణాభివృద్ధి శాఖను ప్రత్యేక స్వీకరించి, అభివృద్ధిపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పశ్చిమ గోదావరి జిల్లాపై ఇప్పుడు ఫోకస్ పెట్టారు. చిన్నతనంలో పవన్ పెరిగిన ప్రాంతాలైన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే తన పేషీ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో, మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి కోసం ఈ నెల 28న గ్రామ అభివృద్ధి సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం మొగల్తూరు,



# ‘కమీషన్ల’పై దద్దరిల్లిన సభ!

- 30% కమీషన్లు తీసుకుంటున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారన్న కేటీఆర్..
- 20% కమీషన్లంటూ సెక్రటేరియెట్‌లో కాంట్రాక్టర్ల ధర్నాలు జరిగాయని వ్యాఖ్య
- దీనిపై తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరిక
- మీలా అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోపిడీ చేసేందుకు రాజకీయాల్లోకి రాలేదంటూ ఫైర్
- భట్టి వ్యాఖ్యలతో బీఆర్ఎస్ సభ్యుల నిరసన.. శాసనసభలో ఇరుపక్షాల ఆందోళనలు, నిరసనలు



2లో

హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ బుధవారం దద్దరిల్లింది. ప్రభుత్వ పెద్దలు కమీషన్లు తీసుకుంటున్నారంటూ బీఆర్ఎస్ సభ్యుడు కె.తారకరామారావు పేర్కొనడం, ఒళ్లు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మాట్లాడాలంటూ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హెచ్చరించడంతో ఇరుపక్షాల మధ్య విమర్శలు,

# మిర్చి రైతుల ఆందోళన ప్రభుత్వానికి కనిపించదా?



పురుగు మందులు స్ప్రే చేయాల్సి వస్తుందన్నారు. ఒక ఎకరానికి పురుగు మందుల ఖర్చు సుమారు 1,50,000 అవుతుందని,మిర్చి కి తెగులు ఎక్కువైనందున ఎకరాకు 25 క్వింటాళ్లు రావలసిన దిగుబడి కనీసం 10 క్వింటాళ్లు కూడా రావటం లేదన్నారు. ఇంతకు ముందు కూలీలు రోజుకి 300 రూపాయలు కి వచ్చేవారు.ఇప్పుడు నిత్యవసర సరుకులు పెరిగినందు వలన కనీసం 500 రూపాయలు లేనిది ఎవరు మిర్చి కోతకు రావట్లేదనీ. ఒక క్వింటా మిర్చి కోతకు ఐదు వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఈ రకంగా దిగుబడి తగ్గి,కూలీలు రేట్లు పెరగటం వల్ల రైతుకి ఎకరాకి కనీసం లక్ష నుంచి రెండు లక్షలు వరకు నష్టం వస్తుందన్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి గిట్టుబాటు ధర లేకపోవడం ఏ కాకుండా పెట్టిన పెట్టుబడి సైతం పూర్తిస్థాయిలో రాకపోవడం వల్లరైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులకు నెట్టబడుతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా ఈ కూటమి ప్రభుత్వానికి ఇవేమీ పట్టడం లేదనీ ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రైతు సంక్షేమమే ధ్యేయం, దేశానికి రాష్ట్రానికి రైతే వెన్నుముక అనే కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆలోచన అంతా ప్రతి గ్రామ%శీ%లో నాలుగైదు బెల్టు షాపులు ఏర్పాటు చేయించి, తమ కార్యకర్తల జేబులు నింపడంపై ఉన్న శ్రద్ధ మిర్చి రైతుల మీద లేకుండా పోయిందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మిర్చి కింటాకి రాష్ట్ర ప్రభుత్వం కనీసం 15,000 రూపాయలకి ధర ప్రకటించి ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నేతలు, అధికారులు కలిసి పనిచేయాలి



(మొదటి పేజీ తరువాయి)

అడ్మినిస్ట్రేషన్ సర్వీసలో ఉన్నారు. కానీ, మెరుగ్గా పనిచేయడం లేదు. మీ నాలెడ్జ్ ఇక్కడ చూపిస్తున్నారు. నాకు కావాల్సింది అది కాదు. మీరు ఏమి చేశారో చెప్పండి. ఇక్కడ విజ్ఞాన ప్రదర్శనలు వద్దు. ఏం చేయబోతున్నారో చెప్పండి" అంటూ కలెక్టర్లకు చంద్రబాబు క్లాసు తీసుకున్నారు. కలెక్టర్ల సదస్సు చివరి రోజు బుధవారం జిల్లాల వారీగా సీఎం సమీక్షలు నిర్వహించారు. "ఏప్రిల్ నుంచి గ్రామాలకు సీనియర్ అధికారులు వెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు తదితర అంశాలపై అధ్యయనం చేయాలి. అసలు గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడమే సదస్సు ఉద్దేశం." అని చంద్రబాబు వివరించారు. వ్యవసాయ, ఉద్యానవన రంగాల్లో డ్రోన్ల వినియోగంపై కర్నూల్ కలెక్టర్ రంజిత్ భాషా చెప్తుండగా, ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. ఇక్కడ సిద్ధాంతాలు చెప్పొద్దు. ప్రాక్టికల్‌గా ఏం చేశారో చెప్పండి అని సూటిగా అడిగారు. "డ్రోన్ల వినియోగం గురించి చెప్పి ఏడాది కావొస్తోంది. ఒక్కరు కూడా చెప్పింది చేయకపోతే ఎలా ? మీరు రాజకీయనాయకుల కంటే మెరుగైన ఐఏఎస్ అనే స్థాయిలో ఉన్నారు. మీరు చెప్పింది చేయకపోతే ఎలా? మీ మెదడుకు పదును పెట్టండి. నాకు కథలు, మీ భావాలు వద్దు. రొటీన్ మీటింగులు వద్దు. నన్ను ఇంప్రెస్ చేయడానికి మాట్లాడుతున్నారు తప్ప ఫలితాలు సాధించేలా మాత్రం పని చేయడం లేదు." అని చంద్రబాబు అన్నారు. "మీరు ఏం చేశారో చెప్పవద్దు. మీ బెస్ట్ ప్రాక్టీస్ ఉంటే చెప్పండి. ఉపన్యాసాలు వద్దు. మీ జిల్లా తలసరి ఆదాయం ఎంత." అని ఉమ్మడి గోదావరి జిల్లాల కలెక్టర్లను చంద్రబాబు ప్రశ్నించారు. "మీ తలసరి ఆదాయం తగ్గుతోంది. మీ ఐదు జల్లాల్లో ఏలూరు బెస్ట్, నన్ను కన్విన్స్ చేయవద్దు. నా లెక్కలు నాకు ఉన్నాయి. మీ ఆలోచనలు, విధానం మారాలి. ప్రజల్లో సంతృప్తి రావాలి. మీరు ఇక్కడ ఏం నేర్చుకుంటున్నారు.? ఇక్కడకి వచ్చిన తర్వాత నేర్చుకుని వెళ్లాలి. సమస్య వాళ్లు చెబితే మంత్రులు పరిష్కారం చూపించాలి. బయో వేస్ట్‌పై ఒక్క కలెక్టర్ మాట్లాడలేదు." అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ అధికారి గిరీష సమావేశానికి రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇంతకంటే ముఖ్యమైన మీటింగులు ఏమున్నాయి ఆయనకు. సీఎస్ గారు ఆయన్ను పిలిచి మాట్లాడండి' అని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు పనిచేసే చోట నివాసం ఉండాలని, దీన్నొక పాలసీగా తీసుకురావాలని కోరారు. కొత్త జిల్లాల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ...జిల్లాలను గతంలో ఇష్టానుసారంగా విభజించడం వల్లే సమస్యలు వస్తున్నాయని తెలిపారు. "అన్ని జిల్లాల్లో, శాఖల్లో క్రమబద్ధీకరణ చేపట్టాలి. ఉద్యోగ ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. కీలక నిర్ణయాలు తీసుకోవడానికి పాత జిల్లా హెడ్‌క్వార్టర్‌కు వెళ్లే పరిస్థితి ఉండకూడదు. ఏ జిల్లా నిర్ణయాలు ఆ జిల్లాలోనే తీసుకోవాలి. పెద్ద పోస్టులు ఖాళీగా ఉంటే తర్వాతి అధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పండి." అని చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు వేసవిని దృష్టిలో ఉంచుకుని భూగర్భ జలాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. 'మీ ధ్యాస ప్రజల ఆదాయం, ఆరోగ్యంపై నిలపండి" అని చంద్రబాబు నిర్దేశించారు.

## భద్రాచలంలో విషాదం..
## బిల్డింగ్ కూలి పలువురి మృతి

భద్రాచలం భద్రాచలంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ ఆరు అంతస్తుల భవనం నిట్టనిలువునా కూలిపోయింది.. ఇద్దరు తాపీ మేస్త్రీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. అయితే పలువురు కూలీలు కూడా ఉండే అవకాశముందని అనుమానిస్తున్నారు. బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం భద్రాద్రి రామయ్య ఆలయానికి కూతవేటు దూరంలో (సూపర్ బజార్ సెంటర్‌లో) ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీపతి నేషనల్ సేవా ట్రస్టుకు చెందిన శ్రీ విజయ కనకదుర్గ భవానీ దేవస్థానం భద్రాద్రి భవానీ పేరుతో అక్కడ భవన (గుడి) నిర్మాణం చేపట్టింది. సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన పాత ఇంటిపైనే సామర్థ్యానికి (జీం1కు అనుమతి) మించి జీం5 నిర్మాణం చేపట్టడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక్కసారిగా భవనం పేక మేడలా కూలి పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో స్థానిక జగదీశ్‌కాలనీకి చెందిన మేస్త్రీ పడిచాల ఉపేందర్‌రావు, లంబాడీ కాలనీకి చెందిన మేస్త్రీ కామేశ్ ఉన్నట్లు వారి కుటుంబీకుల ద్వారా తెలిసింది. ప్రమాద విషయం తెలిసి ఇద్దరి కుటుంబీకులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. అయితే మేస్త్రీలకు సాయంగా కూలీలు కూడా అక్కడ ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం ఘటనపై స్థానికుల సమాచారంతో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు శాఖ అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ తదితరులు హుటాహుటిన చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాన్ని రప్పించారు. సింగరేణి కార్మికులు సారపాక ఐటీసీ నుంచి తెప్పించిన యంత్రాలతో శిథిలాలు తొలగిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో చిక్కుకుపోయిన మేస్త్రీ కామేశ్ తనను కాపాడాలంటూ అరుస్తున్నట్లు సహాయక సిబ్బంది గుర్తించారు. అతడున్న గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు అందిస్తున్నారు. కలెక్టర్ జితేశ్‌తో పాటు అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకుపోయారన్న దానిపై అధికారులు స్పష్టతనివ్వలేదు. ఇటు భవన యజమాని శ్రీపతి దంపతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం.



## 'లోక్ సభలో నాకు మైకు ఇవ్వడం లేదు'

(మొదటి పేజీ తరువాయి)



తల్లి-కుమార్తె, భర్త-భార్య సభ్యులుగా ఉండడం ఈ సభ చూసిందని..ఈ నేపథ్యంలో సభలో సభ్యులు 349 నిబంధనకు అనుగుణంగా నడచుకోవాలని, ముఖ్యంగా ప్రతిపక్ష నేత నియమాల ప్రకారం ప్రవర్తించాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. సభాపతి ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి తక్షణ కారణమేంటో తెలియరాలేదు. అనంతరం పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్ మీడియాతో మాట్లాడారు. 'సభలో నన్ను మాట్లాడనివ్వాలని విజ్ఞప్తిచేశాను. కానీ ఆయన పారిపోయారు. సభ నడిపే పద్ధతి ఇది కాదు. నా గురించి నిరాధారంగా మాట్లాడారు. నా ప్రస్తావన తెచ్చినందున నాకు మాట్లాడే అవకాశమివ్వాలని అడిగాను. అవసరం లేకపోయినా ఆయన సభను వాయిదావేసి వెళ్లిపోయారు. సభలో ప్రసంగించేందుకు ప్రతిపక్ష నేతకు చాన్సివ్వడం సంప్రదాయం. నేను ఎప్పుడు లేచినా మాట్లాడేందుకు అనుమతించడం లేదు. ఏడెనిమిది రోజులుగా ఇది జరుగుతోంది. ఇదో కొత్త ఎత్తుగడ. ప్రతిపక్షానికి ఇక్కడ తావులేదు' అని ఆరోపించారు. మరోవైపు.. స్పీకర్ నిష్క్రమించగానే.. లోక్‌సభలో కాంగ్రెస్ ఉపనేత గౌరవ్ గొగోయ్, విప్ మాణిక్కం ఠాగూర్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సహా సుమారు 70 మంది కాంగ్రెస్ ఎంపీలు ఆయన చాంబరుకు హడావుడిగా చేరుకున్నారు. తమ నేతకు కొన్ని రోజులుగా అవకాశమివ్వడం లేదని ఆక్షేపించారు. ఆయనపై వ్యాఖ్యలు చేయడానికి కారణాలేంటో తెలుసుకోగోరారు. అయితే తమ ప్రయత్నం ఫలించలేదని కొందరు ఎంపీలు తెలిపారు. కాగా.. మౌలిక పార్లమెంటరీ మర్యాదల గురించి ప్రతిపక్ష నేతకు స్పీకర్ గుర్తుచేయాల్సి రావడం అవమానకరమని బీజేపీ ఐటీ విభాగం ఇన్‌చార్జి అమిత్ మాలవీయ వ్యాఖ్యానించారు. మాణిక్కం ఠాగూర్ సభలో ప్రసంగిస్తుండగా.. రాహుల్ లేచి తన సోదరి ప్రియాంక సీటు వద్దకు వెళ్లి ప్రేమగా ఆమె బుగ్గలు నొక్కుతున్న దృశ్యాన్ని మాలవీయ పోస్టు చేశారు. అన్నాచెల్లెళ్ల ప్రేమాభిమానాలకు ఇది నిదర్శనమైనప్పటికీ.. పార్లమెంటు జరుగుతుండగా రాహుల్ అలా చేయడాన్ని సభాపతి తీవ్రంగా పరిగణించినట్లు కనబడుతోందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## యూపీఐ సేవల్లో అంతరాయం

(మొదటి పేజీ తరువాయి)

ఏటీఎంల వద్దకు పరుగులు తీశారు. కొవిడ్ సమయంలో పెరగడం మొదలైన యూపీఐ చెల్లింపులు ఆ తర్వాత కాలంలో బాగా ఊపందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రాంతాల్లో ప్రజలు దాదాపు 90 శాతం చెల్లింపులు పేమెంట్ యాప్స్ ద్వారానే చేస్తున్నారు. అంతటి కీలకమైన యూపీఐ సేవలకు అంతరాయం.. అందునా వ్యాపారాలు జోరుగా సాగే సాయంత్రం సమయంలో కలగడంతో.. హొటళ్లు, కిరాణాషాపులు, షాపింగ్ మాల్స్, చిరువ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యపై సామాజిక మాధ్యమాల ద్వారా పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. దీంతో ఎక్స్‌లో 'యూపీఐడౌన్' అనే హ్యాష్ ట్యాగ్ వైరల్ అయ్యింది.

## ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కమిటీ ఏర్పాటు అభినందనీయం





**చింతపల్లి అస్త్రం ప్రతినిధి:** అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య అల్లూరి సీతారామరాజు జిల్లా సంఘానికి భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు శుభాకాంక్షలు తెలియజేశారు.జాతీయ స్థాయిలో 1967లో నాగ్ పూర్ కేంద్రంగా ఏర్పాటు చేసిన అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని,జిల్లా కమిటీ అసోసియేట్ అధ్యక్షుడుగా కొర్ర మల్లేశ్వరరావు,అధ్యక్షుడుగా గదబరి సోంబాబు, ప్రధాన కార్యదర్శిగా కంగల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా లకే వి ఎల్ ఎన్ పాత్రుడు, మట్ల క్రిష్ణరెడ్డి,కాక రాజు,కారం లక్ష్మీ వరప్రసాద్ లతో పూర్తి స్థాయిలో జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర అధ్యక్షుడు మడావి నెహ్రూ, కార్యనిర్వాహక అధ్యక్షుడు చిట్టపులి శ్రీనివాస్ పడాల్,ఆర్గనైజర్ సోమెల సింహాచలం లకు భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ,భవిష్యత్తులో ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడంలో సఫలీకృతులౌతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పశ్చిమి గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం పెనుగొండల్లో గ్రామలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి సభల్లో గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి వాటిపై దృష్టిపెడతారు. అదే సమయంలో అయా గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలను సైతం అధికారులు స్వీకరించి వాటి పరిష్కారంపై దృష్టిపెడతారు. తమ గ్రామాలకు సంబంధించి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని.. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు చెప్పుకునే అవకాశం రావడంతో పెనుగొండ, మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, ఫైర్ ఇంజన్లు, ఇతర మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పెనుగొండ గ్రామానికి సంబంధించి ఉన్న సమస్యలు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సభకి హాజరుకావాలని ఇప్పటికే జనసేన నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. మరోవైపు మొగల్తూరు గ్రామంలో ఎప్పటి నుంచో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి అంశాలతో పాటు- పర్యాటకంగా ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు నేరుగా పంట కాలవల్లోకి చేరుతున్న పరిస్థితిపై అక్కడే రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు రైతుల సైతం సిద్ధమవుతున్నారు. ఇంతకాలం సమస్యలు అపరిష్కృతంగా ఉండడానికి కారణాలు ఏంటి, భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి పనులు ఏంటనే అంశాలను మరింత లోతుగా ఆరా తీస్తున్నారు.

# 'కమీషన్ల'పై దద్దరిల్లిన సభ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతివిమర్శలు, అరుపులు, కేకలతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది.

బడ్జెట్ పద్దులపై బుధవారం జరిగిన చర్చలో బీఆర్ఎస్ సభ్యుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతుండగా మంత్రులు పదేపదే అడ్డుపడటంపై కేటీఆర్ అభ్యంతరం తెలిపారు. "మంత్రులు పదే పదే అడ్డుపడుతున్నారు. సంయమనం ఉండాలి. మేం కూడా రెచ్చగొట్టగలం. 30శాతం కమీషన్ తీసుకుంటున్నారని వాళ్ల ఎమ్మెల్యేలే అంటున్నారు. 20శాతం కమీషన్ అంటూ సచివాలయంలో (కాంట్రాక్టర్ల) ధర్నాలు అవుతున్నాయి"అని వ్యాఖ్యానించారు. దీనిపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. "కేటీఆర్‌ను చాలెంజ్ చేస్తున్నా.. మీ ఆరోపణలను రుజువు చేయండి. లేకుంటే సభకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పండి"అని సవాల్ చేశారు. గత ప్రభుత్వం పాపం వల్లే రూ.లక్ష కోట్ల పనులు చేసిన వారు బిల్లులు రాక సచివాలయం చుట్టూ తిరుగుతున్నారన్నారు.

**ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ..**

కేటీఆర్‌ను ఉద్దేశించి భట్టి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "బాధ్యతతో రాజకీయాల్లో వచ్చాం. అడ్డగోలుగా మీలా రాష్ట్రం మీద పడి బరితెగించి దోపిడీ చేయడానికి రాలేదు. నాలాగా అణగారిన వర్గాలు, బాధితులు, పీడితులు, పేద కుటుంబాల కోసం ఏదో చేయాలని ఉన్నతమైన ఆశయంతో వచ్చిన వాళ్లం. మీలా ఏడెనిమిది లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని పాడు చేసిపోయేందుకు రాలేదు. మాట్లాడే ముందు బాధ్యత, నిబద్ధత ఉండాలి. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. ఏదీ పడితే అది మాట్లాడితే చెల్లుతుంది అనుకుంటున్నారా?"అని మండిపడ్డారు. ఇదే సమయంలో కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు మొదలుపెట్టారు.

3
సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
పేజీలు : 8
ప్రకాశం - బాపట్ల
గురువారం 27 -3-2025



## తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుంది

### పట్టణ పార్టీ అధ్యక్షులు ఖుద్దుష్

పొదిలి అస్త్రం ప్రతినిధి : తెలుగుదేశంపార్టీ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని పొదిలి పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు ముల్లా ఖుద్దుష్ అన్నారు. బుధవారంమార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం గుర్తింపు కార్డులను పార్టీ కార్యకర్తలకు, బూత్ కన్వీనర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకుల సమక్షంలో బూత్ కన్వీనర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో తిడిపి బూ త్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి మహాప్రభో



చీమకుర్తి అస్త్రం ప్రతినిధి: వేసవి కావడంతో తాగునీటి సమస్య నెలకొందని తక్షణమే పరిష్కరించాలని మండలంలోని పలు గ్రామాల ప్రజలు చేతులెత్తి అధికారులను మొక్కుతున్నారు. మండలంలోని నక్కల వాగు సమీపం లోని క్రిస్టియన్ పాలెం నివాసితులకు మంచినీటి పైపులైన్లు వేసి మునిసిపల్ శాఖ సరఫరా చేయాలని, లేనిపక్షంలో తక్షణం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు, దీర్ఘకాలికంగా నెలకొన్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోలేదని ఎప్పటికైనా స్పందించి ఒక బోరింగు వేయాలని కోరారు. ఇదే కాకుండా 1వార్డ్ పరిధిలోని పాటిమీదపాలెంలో సిమెంట్ రోడ్,సైడ్ కాలువ నిర్మించాలని కోరుతూ మునిసిపల్ కమీషనర్ రామకృష్ణకి, ఛైర్మన్ చంద్ర, రాజ్యలక్ష్మి లకు, వార్డ్ కౌన్సిలర్ లకు ప్రజా చైతన్య యాత్రల సందర్భంగా వచ్చిన సమస్యలను వివరించి అర్జీలను సిపిఎం నేతలు అందజేశారు. దీనికి స్పందించిసమస్యల పరిష్కారానికి కమీషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు, మండల నాయకులు కుమ్మిత శ్రీనివాసులు రెడ్డి స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్ ఎం సి సభ్యురాలు మంగమ్మకు ఆర్ధిక చేయూత

సింగరాయకొండ అస్త్ర ప్రతినిధి : సింగరాయకొండ మండల బింగినపల్లి గ్రామ ఎస్టి కాలనీ ఎం పి పి స్కూల్ ఎస్ ఎం సి సభ్యురాలు కత్తి మంగమ్మ కు మధుమేహ వ్యాధి, నరాల బలహీనత తో కాలి వేలు కూడా తొలగించి, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆమెకు వైద్య సహాయ నిమిత్తము పాఠశాల ఉపాధ్యాయులు కేశవరపు జాలిరెడ్డి, బీసాబత్తిన శ్రీనివాసరావులు పాఠశాల తరుపున రూ 10,000/- (పది వేలు) లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. పాఠశాల ఎస్ ఎం సి సభ్యురాలు అయిన మంగమ్మ కుమార్తె బింగినపల్లి ఎస్టి కాలనీ పాఠశాలలో 2వ తరగతి చదువుతున్నది అని, ఆర్థిక స్తోమత తక్కువగా ఉండి, చిన్న వయసులోనే ఈ విధంగా అనారోగ్యానికి గురి కావడం చాలా బాధగా ఉందని దేవుని దీవెనలతో త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నామని జాలి రెడ్డి, బీసాబత్తిన చెప్పారు.వారితోపాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఎం సి వైస్ ఛైర్మన్ పొట్లూరి మాలాశ్రీ, సభ్యులు యాకసిరి వాణి, చేవూరి అల్లూరమ్మ, కత్తి పద్మావతి, యాకసిరి భవాని, పాదర్తి విజయలక్ష్మి, పాఠశాల ఆయా చేవూరి జ్యోతి, కుక్ ఏజెన్సీ పొట్లూరి వెంకమ్మ, చౌటూరి వెంకట లక్ష్మమ్మ, స్థానిక నాయకులు పొట్లూరి రమణయ్య, వార్డ్ మెంబర్ చేవూరు శ్రీను పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.









## నవోదయ లో కనిగిరి కె.టి.సి విద్యార్థుల ప్రభంజనం

### నవోదయకు ఎంపికైన 6 గురు కె టి సి విధ్యార్థులు







కనిగిరి అస్త్రం ప్రతినిధి : నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో కనిగిరి కె టి సి స్టడీ సర్కిల్ విద్యార్థులు విజయదుందుభి మ్రోగించారు. జనవరి 18 న జరిగిన నవోదయ పరీక్ష ల ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల పై కె టి సి స్టడీ సర్కిల్ ఛైర్మన్ డా!! కె టి సి పాపారాయుడు మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈ విద్యా సంవత్సరం కూడా మొదటి విడత లో 6 సీట్లు ఉమ, భవ్య, నబీషా, ప్రతాప్, భరత్, నాగతేజ అను విద్యార్థులు సాధించారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి 3,4, 5 వ తరగతి విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ సివిల్స్, నవోదయ, సైనిక్, ఐ ఐ టి మరియు నీట్ ఫౌండేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కె టి సి స్టడీ సర్కిల్ ఛైర్మన్ డా!! కె టి సి పాపారాయుడు ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, తల్లి దండ్రులు మరియు విద్యార్థులను అభినందించారు.

## ఇఫ్తార్ విందు పాల్గొన్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





పామూరు, అస్త్రం ప్రతినిధి : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఇరువూరు రోడ్ లోని మసీదు వద్ద ముస్లింల సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు వడ్డించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ యారవ శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు ఖజా రహమతుల్లా, లక్ష్మీ నర్సాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, టిడిపి నాయకులు బోయళ్ల నారాయణరెడ్డి, షేక్ శంషూర్, షేక్ హాజీ గౌస్, ఆర్అర్ రఫీ, ఫత్తు మస్తాన్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, మాజీ ఏఎంసి డైరెక్టర్ మౌలాలి, జనసేన నాయకులు షేక్ సందాని, వరికుటి హనుమంతరావు, డివి మనోహర్, కావేరి రసూల్, మోపాడు ఛైర్మన్ చుంచు కొండయ్య, రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, మరియు టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూనూరి ప్రకాశంకు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆర్థిక సాయం




పామూరు, అస్త్రం, ప్రతినిధి మండలం లోని వగ్గంపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకుడు పూనూరి ప్రకాశం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి బుధవారం మండల నాయకులతో కలిసి ఆయన పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు రూ. 5000/- ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా పార్టీ, మేమూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, రెడ్డి,జొన్నలగడ్డ గోవిందయ్య,బిసిసెల్ చెనికల శ్రీను,ఎస్సీ సెల్ తాతపూడి రాము, క్రిస్టియన్ మైనారిటీ ఏండ్లురి సాల్మాన్,పార్టీ ఉపాధ్యక్షులు ఎలిక అచ్చయ్య, విద్యార్థి విభాగం కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం షేక్ భార షరీఫ్, పోతుల రమేష్,మన్నేం మాధవ రావు, పాలేటి ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మఠ్రి రాజు,షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ ఖాజావలి, పుట్లూరి రవీంద్ర రెడ్డి, మడతల చిరంజీవి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీనివాసులు, మద్దులూరి మహేష్,బైరెడ్డి లక్ష్మీరెడ్డి, పోలేంరెడ్డి,వెంకటేశ్వర్లు,సాల్మన్,లాభాను, జాన్, ఏసుపాదం, ఎలైజర్, కొండలరావు, ఇశ్రాయేలు పాల్గొన్నారు

సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
ప్రజలు
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
గురువారం 27-3-2025

# పొదిలి నగర పంచాయితీలో నీటికొరతను తీర్చాలని...

## సిపియం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు యం.రమేష్

పొదిలి అస్త్రం ప్రతినిధి: పొదిలి నగర పంచాయతీలో నీటి కొరత ఎక్కువగా ఉందని తక్షణమే నగర పంచాయతీ అధికారులు ట్యాంకర్లద్వార నీటిని సరఫరచెయ్యాని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు యం. రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం పొదిలిలో నీరు, డ్రైనేజీ, పొదిలి పెద్దచెరువును త్రాగునీటి రిజర్వాయర్ గామార్చాలని సిపియం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాలో రమేష్ మాట్లాడుతూ పొదిలి నగర పంచాయితీలో త్రాగు, వాడుకనీరులేక పేదలు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. 40 ఏండ్ల క్రితం నిర్మించిన యన్.ఎ.పి., బుగ్గచలం వాటర్ పదకాలు పెరిగిన పట్టణ ప్రజలనీటిఅవసరాలకుఏమాత్రం సరిపోవటంలేదన్నారు. పైపులు తుప్పుపట్టి ఎక్కడికక్కడ పగిలిపోతున్నాయన్నారు .ప్రజల దాహర్తిని శాశ్వతంగా తీర్చటానికి పొదిలి పెద్దచెరువును రిజర్వాయర్ గా మార్చి సాగర్ జలాలతో నింపాలని ప్రజల ఛిరకాల డిమాండ్ మేరకు నాటి వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా పనులు ప్రారంభించి నిలిపివేసిందన్నారు. పొదిలి పెద్దచెరువును సాగర్ జలాలతో నింపటమే తమ ప్రథమకర్తవ్యమన్న కూటమినేతలు 9 నెలలైన ఆగిపోయిన పనులు ప్రారంభించలేదన్నారు. అధికార, ప్రతిపక్షపార్టీలు పొదిలిలో నీటి సమస్యను ఎన్నికల కోసం వాడుకొంటున్నారు తప్ప పరిష్కరించాలన్న శిత్తశుద్ధి లేకపోవటమే పొదిలి ప్రజల పాలిట శాపంగా మారిందన్నారు. ఈస్థితిలో యేటికేటికి పొదిలిలో నీటిసమస్య తీవ్రరూపం దాల్చుతుందన్నారు.తక్షణం ప్రజలకు నీటికొరతను తీరుస్తున్న ఉచిత నీటి ట్యాంకర్లను నిలిపి వేయడంతో డ్రమ్మునీరు 30 రూపాయలు పెట్టి కొనుక్కొవాల్సి వస్తుంది. ఐదుగురు సభ్యులుగల కుటుంబం రోజుకి త్రాగు, వాడుకనీటికోసం 100 రూపాయలకు పైగా ఖర్చుచేస్తున్న పైగా ఖర్చుచేస్తున్నారు. పశుపోషణ ఉన్న కుటుంబాలు 200లకు పైగా ఖర్చుపెడుతున్నారు. దీనితో రోజువారి కూలిపై ఆదారపడిజీవించే కుటుంబాలు రాత్రులు నిద్రమానుకొని దూరంగా ఉన్న ఆర్. టి. సి. డిపో, కాలేజీరోడ్ సెంటర్, యన్. ఎ. పి. పంప్ హౌస్, దర్శిరోడ్డులోని కుళాయిల వద్దకు వెళ్ళి రిక్షాలలో, మోటార్ బైక్ లపై నీరుతెచ్చుకుంటున్నారని తెలిపారు దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు. ఇంతటి




విపత్కర పరిస్థితులున్న పాలకులకు చీమకుట్టినట్లుగా కూడ లేదు.పొదిలి నగరపంచాయితీలో నీటి ఎద్దడి ఉన్న నేతపాలెం, బ్రహ్మయ్యతోట, బి. సి. కాలనీ, ప్రకాష్ నగర్, టైలర్స్ కాలనీ, ఇస్లాంపేట, కాటూరివారిపాలెం యస్. టి. కాలనీలతో పాటు నీళ్ళలేని ఇతర ప్రాంతాలకు తక్షణం ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరాచేయాలన్నారు. ఈ ధర్నాలో సిపియం పొదిలి ప్రాంతీయకమిటి కన్వీనర్ పి. బాలనర్సయ్య, నాయకులు జి. నరసింహారావు, ఆర్. తిరపతయ్య, ఎ. శ్రీనివాసులు, యం. సుబ్బారావు, ఎ. బాదుల్లా,నేతపాలెం, బ్రహ్మయ్యతోట,కాటూరివారిపాలెం, ప్రకాష్ నగర్ ప్రజలు వి.అనిత,వడ్డే ఆనంద్, వడ్డే నరేంద్ర,రమణ,పి. ధినేష్, రమ, అంజమ్మ, మల్లేశ్వరి, చంద్ర, సాంబ, రాజు, బార్గవ్ లు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం మేట్లకు శిక్షణ

## ఏపీవో వి. శ్రీనివాస్ నాయక్




చంద్రశేఖరపురం, అస్త్రం, మార్చి 26 : చంద్రశేఖరపురం ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి హామీ పథకం మేట్లకు శిక్షణ తరగతులను ఏపీవో వి. శ్రీనివాస్ నాయక్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఫారం ఫండ్స్, ఇంకుడు గుంతలు, పూడికతీత, హార్టికల్చర్ వివిధ పనులను చేపట్టాలని సూచించారు ముఖ్యంగా ప్రతి గ్రామంలో ఉపాధి పనులు కోరిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించి పనులకు తగ్గట్లు కూలీలు అందించాలన్నారు ఉపాధి హామీ పనులను నిర్నిత కాల వ్యవధిలో పూర్తి చేసి మండలం నకు మంచి పేరు తీసుకురావడానికి సహకరించాలని కోరారు ఉపాధి హామీ చట్టం సహాయంతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు మేట్లు సహకరించాలని కోరారు మండల పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీలలో చేపట్టవలసిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించామని వీటిని చేపట్టేందుకు అంచనాలను వేసి పనులు ప్రారంభించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఒకరి పేరు మీద మరొకరు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు ప్రస్తుతము శిక్షణ పొందిన మేట్లు పనుల నిర్వహణలో అవగాహన పెంచుకొని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈసీ వెంకట్రావు, టెక్నికల్ అసిస్టెంట్లు, మేట్లు తదితరులు పాల్గొన్నారు

# పూనూరి ప్రకాశంకు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆర్థిక సాయం

పామూరు, అస్త్రం, ప్రతినిధి మండలం లోని వగ్గంపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకుడు పూనూరి ప్రకాశం ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో చికిత్స తీసుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని వైసీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు పామూరు మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి బుధవారం మండల నాయకులతో కలిసి ఆయన పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు రూ. 5000/- ఆర్థిక సహాయం చేసి అన్ని విధాలుగా పార్టీ, మేమూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి,జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, రెడ్డి,జొన్నలగడ్డ గోవిందయ్య,బిసి సెల్ చెనికల శ్రీను,ఎస్సీ సెల్ తాతపూడి రాము, క్రిస్టియన్ మైనారిటీ ఏండ్లూరి సాల్మాన్,పార్టీ ఉపాధ్యక్షులు ఎలిక అచ్చయ్య, విద్యార్థి విభాగం కోడూరి లక్ష్మీ నారాయణ రెడ్డి, సాంస్కృతిక విభాగం షేక్ భార షరీఫ్, పోతుల రమేష్,మన్నేం మాధవ రావు, పాలేటి ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు,షేక్ నాయబ్ రసూల్, సయ్యద్ ఖాజావలి, పుట్లూరి రవీంద్ర రెడ్డి, మడతల చిరంజీవి, గంగిరెడ్డి వెంకటరెడ్డి,గుమ్మల్ల వెంకటేశ్వర్లు, తెలుకుట్ల శ్రీనివాసులు, మద్దులూరి మహేష్,బైరెడ్డి లక్ష్మిరెడ్డి, పోలేంరెడ్డి,వెంకటేశ్వర్లు,సాల్మన్,లాభాను, జాన్, ఏసుపాదం, ఎలైజర్, కొండలరావు, ఇశ్రాయేలు పాల్గొన్నారు








## విద్యార్థులకు కంచాల పంపిణీ

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రేవాళ్ళ పాఠశాలలో విద్యార్థులకు కంచాలు అందజేశారు. దాతల సహకారంతో సమకూర్చిన ఈ కంచాలను గ్రామానికి చెందిన మూలపర్తి సూరిబాబు, ప్రధానోపాధ్యాయులు వేంపాటి వరహాల బాబు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బూరుగు లవకుశ మాజీ సర్పంచ్ బొమ్మ పెళ్లి కొండమ్మ , మాజీ సర్పంచ్ మూలపర్తి నాగ పావని పాల్గొన్నారు.

# కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం

### విశాఖలో లూలూ గ్రూపునకు తిరిగి భూ కేటాయింపు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి: చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హార్బర్ పార్క్ సమీపంలో లూలూ గ్రూప్‌నకు గతంలో కేటాయించిన 13.83 ఏకరాలను తిరిగి ఆ గ్రూప్‌నకు ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. విశాఖపట్నంలో లూలూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. అలాగే ఏపీఐఐసీ ద్వారా లూలూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అదే విధంగా విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖపట్నం నగరంలో లూలూ గ్రూప్ సంస్థ అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం, పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు పరిశ్రమల శాఖ ఇప్పటికే వెల్లడించింది. 2017లోనే విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 2023లో లూలూ గ్రూప్‌నకు గత ప్రభుత్వం చేసిన భూకేటాయింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం మళ్లీ షాపింగ్ మాల్‌తోపాటు- హైపర్ మార్కెట్‌ల నిర్మాణం చేసేందుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించి భూ కేటాయింపులు చేయాల్సిందిగా ఏపీఐఐసీని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశించారు.

2014లో ఏపీలో టిడీపీ ప్రభుత్వం కొలువు తీరగానే విశాఖపట్నంలో లూలూ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు.. నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గత టీడీపీ ప్రభుత్వం చేసుకున్న పలు ఒప్పందాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందులో లూలూ గ్రూప్ సైతం ఉంది. అయితే లూలూ గ్రూప్ తమిళనాడులో తన పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువు దీరడంతో ఈ ఏడాది జనవరిలో సీఎం చంద్రబాబుతో లూలూ గ్రూప్ సంస్థల అధినేత అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు లూలూ కంపెనీ తన ఆసక్తిని కనబరిచింది. దీంతో గతంలో కేటాయించిన భూమిని తిరిగి కేటాయిస్తూ.. కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.విశాఖలో లులూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ ద్వారా లులూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ఆదేశాలు జారీ చేసింది. లులూ గ్రూప్ సంస్థ విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు- పరిశ్రమల శాఖ వెల్లడించింది. 2023లో లులూ గ్రూప్‌నకు వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది.

# కోర్టు అంశాలను అసెంబ్లీలో ఎలా ప్రస్తావిస్తారు

### సిఎం వ్యాఖ్యలపై కెటిఆర్ అభ్యంతరం

హైదరాబాద్: పార్టీ ఫిరాయింపులు, ఉప ఎన్నికలపై అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ కామెంట్స్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి ఆయన సీఎం అనే విషయం మర్చిపోతున్నారు.. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ వేదికగా తీర్పు ఇవ్వాలని యత్నం చేస్తున్నారని విమర్శించారు. న్యాయస్థానాల పరిధిలో ఉన్న అంశాలపై వ్యాఖ్యలు చేయవద్దని నిబంధనలు చెబుతున్నాయి.. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ రూల్స్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. తాను నిబంధనలకు అతీతమని.. సుప్రీంకోర్టు కంటే ఎక్కువని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారశైలీని న్యాయస్థానాల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇకనైనా రేవంత్ రెడ్డి పాలనపై వ్యవహరించి పాలనపై దృష్టి సారించాలని.. సూచించారు.

5

సామాన్యుడి ఆయుధం

# అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం 27 -3-2025

# హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : సబ్బవరం మండలం వంగలి పెట్రో యూనివర్సిటీ భూసేకరణలో హైకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అయిన ఒక ప్రకటన విడుదల చేశారు. వంగలి పెట్రో యూనివర్సిటీ భూసేకరణలో వ్యవసాయ కూలీలకు కూడా పునరావాస చట్టం ప్రయో జనాలను పూర్తిస్థాయిలో అందించాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పిందని తెలిపారు. విశాఖపట్నం జిల్లాలో పెట్రోలియం యూనివర్శిటీ భూసేకరణ కేసును విచారించిన జస్టిస్ రావు రఘు నందనరావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు డివిజన్ బెంచ్ ఈ మేరకు శు క్రవారం కీలక తీర్పు నిచ్చిందని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పూర్తి స్థాయిలో పునరావాస ప్రయోజనాలను ఇచ్చి తీరాలని స్పష్టం చేసిందన్నారు. కేవలం పరిహారం ఇచ్చామని చెబితే సరిపోదని పునరావాస చట్టం కింద అందే ప్రతి ప్రయోజనం వ్యవసాయ కార్మికులకు కూడా ఇచ్చి తీరాలని స్పష్టం చేసిందని అన్నారు. భూసేకరణ చట్టం-2013 లో నిర్దేశించిన నిబంధనల మేరకు పునావాసం, నిర్మాణం (ఆర్ఆర్ ప్యాకేజీ) అమలు చేయాలని దిశా నిర్దేశం చేసిందన్నారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వుల్ని నాలుగు వారాల్లోగా ప్రభుత్వం జారీ చేయాలని ఆదే శించిందని తెలిపారు. డి ఫాం పట్టాలు లేకుండా భూమిని సాగు చేసుకునే వాళ్లుకు పరిహారం ఇవ్వక పోయినా, 2013 భూసేకరణ చట్ట నిబంధనల ప్రకారం ఇతర పునరావాస ప్రయోజనాలను కల్పించాలని పేర్కొందని తెలిపారు. పెట్రోలియం యూనివర్సిటీ నిమిత్తం భూ సేకరణ చేస్తున్న ప్రాంతాల్లో డి ఫాం పట్టాలున్న అసైన్డులకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా చెల్లించాలని తెలిపారు. వీళ్లకు 2013 భూసేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాలని అన్నారు. అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం వంగలిలో పెట్రోలియం యూనివర్సిటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ) నిమిత్తం రాష్ట్రం 201.8 ఎకరాల భూమి కేటాయింపునకు 2016, 2017 సంవత్సరాల్లో ఆదేశాలిచ్చిందని. అందులో 20.88 ఎకరాల భూమిపై వివాదం ఏర్పడిందని తెలిపారు. యాజమాన్య హక్కుల కోసం గవర రామూనాయుడుతో సహా 73 మంది 2016 నుంచి 2022 ఏడాది వరకు పిటిషన్లు వేశారని తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని వాళ్ల తరఫున సీనియర్ అడ్వొకేట్ కేఎస్ మూర్తి, లాయర్లు జై భీమారావు, ఎస్వీఎస్ ఎస్ శివరాం వాదించారని అన్నారు. మార్కెట్ విలువ రూ.13 లక్షలు ఉండగా, కేవలం రూ.7 లక్షలు మాత్రమే ఇస్తున్నారన్నారని. భూమిని సాగు చేసే వాళ్లల్లో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలేన్నారు. రాష్ట్రం తరఫున స్పెషల్ ప్లీడర్ సింగమనేని ప్రణతి ప్రతివాదన చేస్తూ,అసైనీలకు ఎకరాకు రూ.7 లక్షలు చొప్పున పరిహార చెల్లింపులు చేశామన్నారు. ఎకరాకు రూ.13 లక్షలను మార్కెట్ విలువ కింద చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. డీ ఫాం పట్టాలు లేని వారికి కూడా పరిహారం ఇచ్చినందున పునరావాసం చెల్లించక్కర్లేదన్నా వాదనల తర్వాత హైకోర్టు వంగలి గ్రామంలో మార్కెట్ విలువను 2013లో ఎకరాకు రూ.7 లక్షలుగా ఉందని చెప్పింది. 2017లో రూ.8 లక్షలు, 2019లో ఎకరాకు రూ.8.5 లక్షలు, 2025 ఫిబ్రవరిలో ఎకరాకు రూ.18 లక్షలని గుర్తు చేసింది. కలెక్టర్, రాష్ట్ర స్థాయి అధికారుల మధ్య జరిగిన అధికారిక లావాదేవీల్లో ఎకరాకు రూ.13 లక్షలను పరిహారంగా నిర్ణయించారని తెలియజేసింది. కాబట్టి, అసైన్ లకు ఎకరాకు రూ.13 లక్షలను పరిహారం చెల్లించాలని ఆదేశించిందని అన్నారు. 2013 భూ సేకరణ చట్టం కింద చెల్లించాల్సిన ఇతర పరిహారాలను వడ్డీతో సహా చెల్లించాల్సిందేనని తీర్పు చెప్పిందని అన్నారు భూమినే నమ్ముకున్న వ్యవసాయ కూలీలు ఉపాధి కోల్పోయిన వారికి పునరావాస ప్యాకేజీ ప్రయోజనాలు కల్పించాలందని తెలిపారు. ఈ మేరకు నాలుగు వారాల్లోగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హైకోర్టు కీలక తీర్పు వెలువరించిందని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వ గౌరవించి వెంటనే అమలు చేయాలని వెంకన్న డిమాండ్ చేశారు.



## చీడికాడ తహసీల్దార్ కు టిడిపి నేతల సన్మానం

చీడికాడ అస్త్రం ప్రతినిధి : చీడికాడ మండలంలో ఇటీవలన నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ కిషోర్ లింకన్ ను మండల టిడిపి నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చీడికాడ మండలానికి చెందిన రెడ్డి రాము, పంచాడా దాలినాయుడు, బీల్ల కోటి, గండి ముసలి నాయుడు, రమణ, రెడ్డి సన్యాసినాయుడు, తో పాటు పలువురు నేతలు తహసిల్దార్ ను కలిసి మండలంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని కోరారు. అనంతరం తహసిల్దార్ కు ఘనంగా సత్కరించారు.

## మోదకొండమ్మను దర్శించుకున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మాడుగుల అస్త్రం ప్రతినిధి : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం మాడుగుల మోదకొండమ్మ అమ్మ వారిని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు బుధవారం దర్శించుకున్నారు. అల్లూరి సీతారామ జిల్లా ఫెడరేషన్ సర్వసభ్య సమావేశానికి వెళుతున్న ఆయనను ఏపిడబ్ల్యూజేఎఫ్ మాడుగుల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిసి అమ్మవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు చేతుల మీదుగా అమ్మవారి చిత్రపటాలు అందజేసి అమ్మవారి కండువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కొండబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ఈశ్వరరావు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఏ ఖాదర్, ఏ పి బి జె ఏ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పి మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు మాకిరెడ్డి వెంకటరమణ, ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ త్రిమూర్తులు, నాగు తో పాటు మాడుగుల నియోజవర్గ ఫెడరేషన్ ప్రతినిధులు ఎం రాజా బాబు, ఎం. శ్రీనివాస్ మూర్తి, దాసరి అచ్యుతరావు,ఎం సతీష్, ఎస్.కె. మస్తాన్, మణికంఠ, ఆర్లి రాజు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ చేయించుకోవాలి..

### ప్రభుత్వం పథకాలు కావాలంటే ఈ కె వై సి తప్పనిసరి

### టీడీపీ డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, పాండురంగస్వామి



ముంచంగిపుట్టు అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలం దారెల గ్రామపంచాయతీ వ్యాప్తంగా జోరుగా ఈ కేవైసీ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంగా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి మాట్లాడుతూ ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తద్వారా ప్రభుత్వ పథకాలు అన్ని అందుతాయని ఈ కేవైసీ ఏ ప్రాంతంలో ఉన్న రేషన్ కార్డు నెంబర్ ద్వారా చేసుకోవచ్చని ప్రభుత్వ పథకాలు పొందే ప్రతి ఒక్కరికి ఈ కేవైసీ తప్పనిసరి అని ప్రతి గ్రామానికి వెళ్ళి జిసిసి డీలర్లు దగ్గరుండి ప్రతి ఒక్కరికి ఈ కేవైసీ చేయించాలని ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు సర్పంచ్ పాండురంగ స్వామి కోరారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సమ్మర్ల గిరీష్ టిడిపి నాయకులు గోపాలం నాగేష్ సహదేవ్ త్రినాథ్ పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ 2025-26 విద్యా క్యాలెండర్ విడుదల!

అమరావతి అస్త్రం న్యూస్ డస్క్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకాడమిక్ క్యాలెండర్ విడుదల చేసింది. ఈ కొత్త విద్యా షెడ్యూల్ విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచే విధంగా రూపొందించబడింది. మొత్తం విద్యా దినాలు: 316 రోజులు.పనిదినాలు: 233,సెలవులు: 83,ముఖ్యమైన సెలవులు: దసరా, క్రిస్మస్, సంక్రాంతి, ఉగాది, రమదాన్, ఇతర పండుగలు.

**కొత్త మార్పులు**

ప్రతి శనివారం బ్యాగ్ లేకుండా, క్రియాశీలక విద్యా కార్యక్రమాలు.ఉర్దూ మాధ్యమ పాఠశాలలకు ప్రత్యేక సమయాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేక మార్గదర్శకాలు.నేను బడికి పోతా డ్రాప్‌అవుట్ విద్యార్థుల సామగ్రి నమోదు డ్రైవ్. ఎస్ ఎస్ సి పరీక్షల షెడ్యూల్ & యాక్షన్ ప్లాన్ - ప్రీ-బోర్డు పరీక్షలు, మెరుగైన ప్రణాళిక.విద్యాసక్తి కార్యక్రమం - హైబ్రిడ్ లెర్నింగ్ ద్వారా మౌలిక విద్య మెరుగుదల.ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్, విద్యార్థుల మౌలిక అంచనా.సబ్జెక్టుల ప్రాధాన్యత: భాషలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ) గణితం, సైన్స్, సామాజిక శాస్త్రాలు.ఆరోగ్య విద్య, వృత్తి విద్య, మానవతా విలువలు. వ్యక్తిత్వ అభివృద్ధి & సాఫ్ట్ స్కిల్స్ ఆల్ కోడింగ్" - IX & X తరగతుల కోసం ప్రత్యేక కోర్సులు.మూల్యాంకన షెడ్యూల్:ఎఫ్ ఎ-1: ఆగస్టు 4, 2025.ఎఫ్ ఏ-2: అక్టోబర్ 15, 2025.ఎఫ్ ఎ-3: డిసెంబర్ 20, 2025.ఎఫ్ ఎ-4: ఫిబ్రవరి 15, 2026. ఎస్ ఏ-1: నవంబర్ 20 - 30, 2025.ఎస్ ఏ-2 (సంవత్సరాంతర పరీక్షలు): మార్చి 16 - ఏప్రిల్ 2, 2026.

ప్రీ-ఫైనల్ & గ్రాండ్ టెస్ట్: ఫిబ్రవరి & మార్చి 2026.

**ప్రత్యేక కార్యక్రమాలు:** ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మాట్లాడే నైపుణ్యాలు అభివృద్ధి.అన్ని పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు. IX & X తరగతులకు ప్రాక్టికల్ లెర్నింగ్. మెడిసిన్, ఇంజినీరింగ్, యూపీఎస్ సి, ఏపీపీఎస్సీ, ఎస్ ఎస్ సి, బ్యాంకింగ్ & ఇతర ఉద్యోగ అవకాశాలపై అవగాహన. విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన, కౌన్సెలింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముందస్తు ప్రణాళికలో భాగంగాఈ అకాడమిక్ క్యాలెండర్ ద్వారా విద్యార్థులకు సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## సిపిఎం ప్రజా చైతన్య యాత్ర

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి : ముంచంగిపుట్టు మండలం కరీముఖిపుట్ పంచాయతీ సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రజా చైతన్యయాత్ర పిలుపుమేరకు కరీముఖిపుట్ పంచాయితీ పరిధిలో గల వెచంగి లో సీపీఎం పార్టీ మండల కమిటీ జి నారాయణ ,జి జీనబందు గ్రాములో సందర్శించారు. ఈ సందర్బంగా గ్రామస్తులు నాయకులు దృష్టికి మంచినీరు సమస్య ఉందని మొర పెట్టుకున్నారు. ఈ సందర్బంగా సీపీఎం నాయకులు మాటాడుతూ వెచ్చంగి గ్రాములో జేజే ఎం నిధులతో మరమ్మత్తుల పేరుతో సెప్టెంబర్ నెల లో మొదలు పెట్టి 7 నెలలు కావస్తున్న నేటికీ పూర్తి చేయకుండా బిల్లు మార్చేసిన గుత్తేదారు పైన చర్యలు తీసుకోని వెంటనే వెచ్చంగి గ్రామములో మంచినీరు అందె విదంగా చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం గ్రామస్తూలు వి గురుమూర్త కే, చలపతి బి, బీమరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.







## నేడు దేవరాపల్లి ఎంపీపీ ఎన్నిక

### అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల పరిషత్ కార్యాలయంలో జరగనున్న ఎంపీపీ ఎన్నిక నేడు (గురువారం) ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎన్నిక ప్రిసైడింగ్ అధికారిణి ఎస్.మంజులవాణి తెలిపారు. ఈ మేరకు ఆమె బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుందని, ఇందుకోసం తహశీల్దార్, స్టేషన్ హౌస్ ఆఫీసులకు నివేదిక పంపడం జరిగిందన్నారు. బీసీ వర్గానికి చెందిన మహిళ ను ఎంపీపీగా ఎన్నుకొనుటకు చేతులెత్తి ఎన్నుకుంటారని తెలిపారు. అనంతరం ఎంపీపీ ప్రకటించి ప్రమాణ స్వీకారం చేస్తామన్నారు. ఈ ప్రక్రియ అంతా సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ సమక్షంలో జరగనుందన్నారు.

## రీ సర్వే పై అవగాహన సదస్సు

చీడికాడ అస్త్రం ప్రతినిధి : గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రీ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని చీడికాడ తహసిల్దార్ కిషోర్ లింకన్ అన్నారు. మండలంలోని జి కొత్తపల్లిలో బుధవారం మూడు గంటల సమయంలో రీ సర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూ సరిహద్దులు గుర్తించడంతోపాటు రికార్డులో పేర్లు మార్పులు చేర్పులు వంటివి పరిష్కరించుకునేందుకు ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్, కిషోర్ లింకన్, రిసర్వే డిప్యూటీ తహసిల్దార్, సర్పంచ్ కొల్లి సూర్య నారాయణ, ఉప సర్పంచ్ కొల్లి పైడునాయుడు, సచివాలయ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.



సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 27 -3-2025

# కే కోటపాడు లో కరెంటు కష్టాలు

## స్పందించని అధికారులు

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు



కే కోటపాడు, అస్త్రం ప్రతినిధి : కె.కోటపాడు మండల కేంద్రంలో విద్యుత్ సమస్యలు తలెత్తాయి. ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో ప్రజలకు తెలియడం లేదు, అసలే వేసవి తాపంతో చిన్నారులు వృద్ధులు ఇబ్బందులు పడుతున్న తరుణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ లైన్ ఇన్స్పెక్టర్ గత నాలుగు నెలలుగా ఆయన వృత్తిరీత్యా ఏం జరిగిందో తెలియదు గానీ ఆ స్థానంలో మరొకరు లేకపోవడం తో విద్యుత్ సమస్యగా తలెత్తిన ఎవరికి చెప్పాలో తెలియడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ అసిస్టెంట్ లైన్మెన్ పోస్ట్ లేదు. ఉన్న లైన్ ఇన్స్పెక్టర్ అడ్రస్ లేకపోవడంతో ఇక్కడ 32 గ్రామాల్లో కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. కోటపాడు లైన్మెన్ బదిలీపై వెళ్లారు. కింతాడ పంచాయతీ 14 గ్రామాలకు లైన్మెన్ లేకపోవడంతో ఆయా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తితే పరిష్కరించచే నాధుడే కరువయ్యారు. ప్రతిరోజు ఏదో సమస్య కారణంగా కరెంటు పోవడంతో ఆ సమస్య ఎవరికీ చెప్పుకోవాలో మండల ప్రజలకు అర్థం కావట్లేదు. ఉన్న ఒకే ఒక ఎలక్ట్రికల్ ఏఈ చంద్రశేఖర రావుకు వినియోగదారులు అందరూ చెప్పుకోవడం సాధ్యం కావట్లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రజల కరెంటు కష్టాలు తీర్చాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ సమస్య పరిష్కారం కాకపోతే అవునా కే. కోటపాడు మండల కేంద్రంలో ధర్నాలకు సిద్ధమవుతామని విద్యుత్తు వినియోదారులు ఈ సందర్భంగా హెచ్చరించారు.



# చోరీ జరిగిన 12 గంటల్లోనే వస్తువుల రికవరీ

## పోలీసులను అభినందిస్తున్న ప్రజలు

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోరీ జరిగిన 12 గంటల్లోనే వస్తువులు రికవరీ చేయడంతో పోలీసులను గ్రామస్తులు బాధితులు అభినందిస్తున్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో చోటు చేసుకున్న సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. చోడవరం మండలం పిఎస్.పేట గ్రామానికి చెందిన కొల్లి లక్ష్మి భర్త సత్యన్నారాయణ అనుఆమె 2025 ఏమి నాయన మార్చి 25న ఉదయం 8 గంటల సమయంలో తన ఇంటికి తాళాలు వేసుకొని పొలంలోకి వెళ్లి తిరిగి ఉదయం 11-00 గంటల సమయంలో ఇంటికి వచ్చి చూసేసరికి తన ఇంటిలో పెట్టిన 2 పేటల బంగారు పుస్తులతాడు (3 తులాలు), నల్లపూసల దండ (2 ్వా తులాలు) మొత్తం 5 ్వా తులాల బంగారు వస్తువులను ఎవరో దొంగిలించుకు పోయినట్లుగా చోడవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన రిపోర్టు మేరకు చోడవరం పోలీస్ స్టేషన్ ఎస్సై బి నాగకార్తిక్ కేసు నమోదు చేసి, పోలీస్ సిబ్బంది, క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ వారి సహాయంతో దర్యాప్తు చేస్తుండగా, ఈ చోరి చేసిన వారు పోలీస్ వారికి భయపడి సదరు వస్తువులను తెచ్చి పిర్యాది ఇంటిలో పడవేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. సదరు కేసు నమోదు చోసిన 12 గంట్లల్లోనే చోరీ సొత్తును స్వాదీనం చేయడం జరిగిందని. అనంతరం కేసు దర్యాప్తు కొనసాగుతున్నదని ఎస్సై తెలిపారు.

# అంగన్వాడి హెల్పర్ కు కార్యకర్తగా పదోన్నతి

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: మండల పరిధిలో గల ముంచంగి పుట్టు సెక్టార్ కు చెందిన జర్రెల పంచాయతీ, దేగల పుట్టు గ్రామ అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ గ విధులు నిర్వాహిస్తున్న తలారి శ్రీదేవి కు ప్రభుత్వ ఆదేశాల మేర జీవో కు అనుగుణంగా హెల్పర్ పోస్ట్ నుండి అంగన్వాడి కార్యకర్తగా బాధ్యతలు స్వీకరనకు ఈనెల 13న జాయినింగ్ ఆర్డర్ ప్రభుత్వం జారీ చేసిందని మండల ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ తెలిపారు. అంగన్వాడీల ట్రైనింగుల కార్యక్రమాలు మండల కేంద్రంలో నిర్వహించడంతో పదోన్నతుల పత్రాన్ని బుధవారం శ్రీ దేవి కు ఐ సి డి ఎస్ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ వరహాలమ్మ అంగన్వాడి కార్యకర్త నవంబర్ నెలలో అనారోగ్యం కారణంగా మృతి చెందడంతో ప్రమోషన్ కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేయగా ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. హెల్పర్ కు సుమారు 8 సంవత్సరాల సర్వీసు తోపాటు , విద్యార్హత కలిగి ఉండడంతో ఆమెకు అంగన్వాడి కార్యకర్తగా ప్రమోషన్ చేసి పదోన్నతుల పత్రాన్ని ప్రభుత్వం జారీ చేశారని తెలిపారు. ప్రభుత్వం నియమ నిబంధనాలకు అనుగుణంగా విధులు నిర్వహించే బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు. దేగల పుట్టు అంగన్వాడి కేంద్రంలో హెల్పర్ పోస్ట్ భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశామని, 21 నుండి 35 సంవత్సరాల లోపు వయోపరిమితి కలిగిన అభ్యర్థులు పదవ తరగతి ఉత్తర్నితులైయుండి గ్రామంలో కోడలు ఈ అయ పోస్టుకు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని పేర్కొన్నారు.







# అయ్యన్న విద్యాసంస్థల్లో ముందస్తు రంజన్ వేడుకలు

కె .కోటపాడు అస్త్రం ప్రతినిధి: సర్వమతాల పండగలను సమభావంతో వేడుకగా చేసే ఇక్కడి అయ్యన్న విద్యా సంస్థల యాజమాన్యం రంజాన్ పండగను కూడా మత సామరస్యానికి ప్రతీకగా విద్యా సంస్థల ప్రాంగణంలో బుధవారం ముందస్తుగా అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ ఈద్ ను చేశారు. అల్లాపై భక్తి శ్రద్ధలతో నెలరోజులపాటు చేసే ఉపవాస పండగలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏటా ముస్లింలు చేసుకునే రెండు పండగలలో మొదటి పండగ రంజాన్ అని చెప్పారు. ఈ పండగ విశిష్టతను, పండగ సందర్భంగా ముస్లింలు పాటించే ఉపవాస ప్రాముఖ్యత గురించి ముస్లిం విద్యార్థులు వివరించారు. నెలరోజుల పాటు నియమ, నిష్టలతో దీక్షలా ఉపవాసం పాటిస్తూ "అల్లా" ను ఏది కోరితే అది నెరవేరుతుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం అని చెప్పారు.రంజాన్ పండగకు సంబంధించి ఖురాన్ లో పొందుపరచిన ప్రాముఖ్యత, విశిష్టతను సహచర విద్యార్థులకు తెలియజేశారు . ఈ సందర్భంగా విద్యార్థులందరికి ఇఫ్తార్ విందులో భాగంగా ఖర్జూరాలను, సేమియా పాయసంలను పంపిణీ చేశారు. విద్యార్థులందరూ ఎంతో ఆసక్తి, ఉత్సాహంతో "ఈద్ ముబారక్" అని చెబుతూ ప్రేమను రాగాలకు ప్రతీకగా పరస్పరం అలింగనం చేసుకున్నారు. ఈ పండగలో పాల్గొన్న అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, నూర్జహాన్ దంపతులు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు చెప్పారు. భక్తి భావంతో ఘనంగా చేసిన రంజాన్ ముందస్తు వేడుకలో స్కూల్,జూనియర్, డిగ్రీ కాలేజీల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు





కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : రాజలక్ష్మి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవం వేడుకలు నాలుగవ రోజు ఘనంగా నిర్వహించారు .కొవ్వూరు పట్టణంలో బసివి రెడ్డి పేట నందు వేంచేసియున్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలలో బుధవారం ఆలయం లో శ్రీ హయగ్రీవ ఇష్ఠి యాగం నిర్వహించారు. మహావిష్ణువుకి ఈ యాగం నిర్వహించడం వలన విద్య బుద్ధులు కలిగి ఉద్యోగం లభిస్తుందని శాస్త్రాలను ఘోషిస్తున్నాయని అర్చకులు వేణుగోపాలచార్యులు తెలిపారు. శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ధర్మకర్త దేవగుప్తపు లక్ష్మణరావు పద్మావతి దంపతులు పీటలపై కూర్చొని శ్రీ హయగ్రీవ ఇష్టియాగాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రో చరణాల మధ్య జరిగిన శ్రీ హయగ్రీవ ఇష్టియాగంలో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలను నిర్వహించుకున్నారు అనంతరం ఆలయం నందు తీర్థప్రసాదాలు వితరణ నిర్వహించారు. సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం వైభవంగా జరిగింది. పట్టణ పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తే పార్టీకి వెన్నుముక: నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి



జి మాడుగుల. అస్త్రం ప్రతినిధి : కార్యకర్తలే పార్టీకి వెన్నుముక లాంటి వారిని పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డి ఈశ్వరి అన్నారు.జి మాడుగులమండల పార్టీ అధ్యక్ష కార్యదర్శిలు వంతల కొండలరావు కిముదు కళ్యాణం ల ఆధ్వర్యంలో పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యకర్తే అధినేత అనే గ్రీవెన్స్ కార్యక్రము పాడేరులో పాల్గొని ,మండలంలో ఉన్నసమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి విషయంలో నిజాయితీగా కష్టపడుతున్న కార్యకర్తలకు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు గిడ్డి ఈశ్వరి,ముఖ్యనాయకులుఆధ్వర్యంలో వంతల కొండలరావు, కిముదు కళ్యాణం, సమిరెడ్డి నాగబ్బాయి, లకె రామకృష్ణ , పాంగి భాస్కరరావు లకు ఘనంగా సన్మానం చేశారు. ఇంకా కష్టపడిన కార్యకర్తలకు గ్రీవెన్స్ కార్యక్రమంలో సన్మానం చేస్తారని గిడ్డి ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలోజి.మాడుగుల మండలం నుండి కె .శ్రీనివాస్ నాయుడు, పి. రాంబాబు , కె .పిన్నయ్య ,కె .చిట్టి నాయుడు,పి. పెంటయ్య, పి. కొండబాబు, ఎస్. సూర్యనారాయణ, వి. బాలకృష్ణ ,ఏ .మచ్చులింగం పాల్గొన్నారు.